క్లుప్తంగా

30న టెక్కలిలో జాబ్ మేళా

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 30వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జేకేసీ, నిమ్మాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంయుక్తగా నిర్వహిస్తున్న జాబ్ మేళాలో సుమారు 600 ఉద్యోగాలు కల్పించేందుకు పది కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జిల్లాస్థాయి రగ్బీ క్రీడాకారుల ఎంపికలు రేపు

టెక్కలి రూరల్: జిల్లా స్థాయి రగ్బీ అండర్–14 పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం జరగనుంది. ఈ మేరకు నిర్వాహక కార్యదర్శి బాడాన నారాయణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2010–13 సంవత్సరాల మధ్య జన్మించి ఆసక్తి ఉన్న బాలబాలికలు ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు ఎంపికలకు హాజరు కావాలన్నారు. ఆధార్ కార్డు, పుట్టినరోజును నిర్ధారించే సర్టిఫికెట్ విధిగా తీసుకురావాలన్నారు.మరిన్ని వివరాల కు 85000 07272 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

లైంగికదాడి కేసులో వ్యక్తి అరెస్టు

కోటబొమ్మాళి: కొత్తపేట గ్రామంలో చిన్నారిపై జరిగిన లైంగికదాడి కేసులో కోరాడ ప్రసాదరావు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్టు పోలీసులు శుక్రవారం తెలిపారు. అతన్ని కోటబొమ్మాళి కోర్టు జూనియర్ సివిల్‌జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత ఎదుట హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించగా.. అంపోలు జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్సై షేక్ మహమ్మద్ అలి తెలిపారు.

60 మంది రక్తదానం

టెక్కలి: రిపబ్లిక్ డే సందర్భంగా పట్టణానికి చెందిన అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. వైద్యులు మహరాజ్, బి.సునీత, వినోద్ తదితరుల పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో 60 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన పేరాడ తిలక్



గిరిబాబుకు సీఎం జగన్ ఫొటోను అందజేస్తున్న తిలక్

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబును వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ పలాసలోని తన స్వగృహం వద్ద శుక్రవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిబాబుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని తిలక్ అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, మండల అధ్యక్షుడు పైల వెంకటరావు, బగాది శ్రీకాంత్ ఉన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలి



తాళభద్రలో మాట్లాడుతున్న పిరియా విజయ

సోంపేట: రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ అన్నారు. తాళభద్ర, సిరిమామిడి పంచాయతీల్లో శుక్రవారం పర్యటించి కార్యకర్తలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తాళభద్ర పంచాయతీ రాణిగాం గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. ఆరు లక్షల చేపట్టనున్న సిమెంట్ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైలదేవదాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, తాళభద్ర, సిరిమామిడి సర్పంచ్‌లు ఉగ్రపల్లి శారద, బైపల్లి ఈశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్ ఉన్నారు.

జగనన్న కాలనీలో దర్యాప్తు

టెక్కలి: టెక్కలి జగతిమెట్ట దరి జగనన్న కాలనీలో శుక్రవారం రెవెన్యూ అధికారులు దర్యాప్తు నిర్వహించారు. కాలనీలో అర్హులైన లబ్ధిదారుల వివరాలను సేకరించాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ యు.విశ్వనాథం ఇటీవల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో తహసీల్దారు ప్రవల్లిక నేతృత్వంలో వీఆర్వోలు బృందాలుగా ఏర్పడి ప్లాట్లు వారీగా సర్వే నిర్వహించి వివరాలను సేకరించారు. అయితే కొంతమంది అందుబాటులో లేరని అధికారులు వెల్లడించారు. పూర్తిస్థాయిలో లబ్ధిదారుల వివరాలను సేకరించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడతామని అధికారులు చెప్పారు.



ఇచ్ఛాపురం రూరల్: తోటూరులో దేశ నాయకులు వేషధారణలో చిన్నారులు



టెక్కలి: సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సమీకృత వసతి గృహం విద్యార్థినుల పిరమిడ్ విన్యాసాలు



నందిగాం: జాతీయ నాయకులు వేషధారణలో ప్రగతి స్కూల్ చిన్నారులు



కాశీబుగ్గ: రామక్రిష్టాపురం సత్యసాయి పాఠశాలలో..

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

దేశం మనదే.. తేజం మనదే..

దేశభక్తి ఉప్పొంగింది. మువ్వన్నెల జెండా సగర్వంగా వినువీధుల్లో రెపరెపలాడింది. 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఊరూరా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, పోలీసుస్టేషన్లు, సచివాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యమన్నారు. భారతవని స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి ఎందరో మహానుభావులు అమరులయ్యారని గుర్తు చేశారు. చిన్నారులు దేశ నాయకుల వేషధారణలో అలరించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలతో బాలబాలికలు అలరించారు. విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



కాశీబుగ్గ: పలాస గౌతమీ స్కూల్‌లో 75 అక్షర ఆకారంలో చిన్నారులు



కవిటి: మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీవో సూర్యనారాయణ, ఎమ్మెల్సీ నర్తు రామారావు



నందిగాం: జాతీయ జెండాను ఎగురవేస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



కంచిలి: బూరగాం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు



కవిటి: లండారిపుట్టుగ సచివాలయంలో త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కంచిలి: మండపల్లి వృద్ధాశ్రమంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వ్యవస్థాపకుడు గుళ్ల రమేష్



టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న డీవీఈఓ ప్రకాశరావు తదితరులు



కాశీబుగ్గ: మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ నాగేంద్రకుమార్



సోంపేట: మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకల్లో ఎంపీపీ నిమ్మన దాస్, ఎంపీడీవో వెంకటరమణ



సోంపేట: పలాసపురం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, సర్పంచ్ జోగారావు



కాశీబుగ్గ: ఎస్.బి.ఎస్.పాఠశాలలో దేశ నాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులతో మున్సిపల్ చైర్మన్ గిరిబాబు



వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవులో గాంధీ విగ్రహం వద్ద యువకుల నివాళులు



కంచిలి: రెవెన్యూ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న తహశీల్దార్ ఎస్.హైమావతి



సోంపేట: కోర్టుల సముదాయంలో జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి పి.భాస్కరరావు



కోటబొమ్మాళి: రెవెన్యూ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ



సోంపేట: రెవెన్యూ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి తహసీల్దార్ సత్యన్నారాయణ నివాళులు



కాశీబుగ్గ: తర్లాకోట ముస్లిం కాలనీలో జాతీయ జెండాలతో చిన్నారుల సందడి



ఇచ్ఛాపురం రూరల్: కె.శాసనం పాఠశాలలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బోర పుష్ప



టెక్కలి: సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్



ఇచ్ఛాపురం: మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణపతాకావిష్కరణలో కమిషనర్ ఎన్.రమేష్, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య



కాశీబుగ్గ: పలాస జూనియర్ సివిల్ కోర్టు వద్ద జెండా ఆవిష్కరణలో జడ్జి ప్రసన్నలత తదితరులు



టెక్కలి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న మేజర్ పంచాయతీ సర్పంచ్ సుజాత, నాయకులు



మందస: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, ఎంపీపీ దానయ్య



మందస: రెవెన్యూ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ బడే పాపారావు



టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జెండాకు గౌరవ వందనం చేస్తున్న చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావు తదితరులు



కంచిలి: మండల పరిషత్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీడీవో నీరజ



టెక్కలి కోర్టు సముదాయంలో జెండాను ఎగురవేస్తున్న ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు తదితరులు



కవిటి: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న టీడీ రామచంద్రరావు, సిబ్బంది



సంతబొమ్మాళి: జాతీయ జెండాను ఎగురవేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎంపీపీ మెరుగు రాజేశ్వరమ్మ



వజ్రపుకొత్తూరు రూరల్: సీతాపురంలో జెండాకు వందనం చేస్తున్న సర్పంచ్, ఉపాధ్యాయులు



పలాస: మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

గ్రామీణ క్రీడాకారులకు గుర్తింపు

కాశీబుగ్గ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం–ఆంధ్రా' క్రీడలు గ్రామీణ క్రీడాకారుల్లో ఇమిడిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి వేదికగా మారాయని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన పలాస నియోజకవర్గస్థాయి ఆడుదాం–ఆంధ్రా పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు మంత్రి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చాలన్నారు. కబడ్డీ పురుషుల విభాగంలో బొడ్డపాడు, పెద్దబొడ్డపాడు, బెల్లుపటియా, కబడ్డీ మహిళల విభాగంలో పల్లిసారధి, బొడ్డపాడు, అంబుగాం, ఖోఖో పురుషుల విభాగంలో పురుషోత్తపురం, కొండలోగాం, అక్కుపల్లి, మహిళల విభాగంలో పద్మనాభపురం, బెల్లుపటియా, నువ్వలరేవు, క్రికెట్ పురుషులు విభాగంలో గోవిందపురం, హరిపురం, చినబడం, మహిళల విభాగంలో బొడ్డపాడు, బాలిగాం, వాలీబాల్ పురుషుల విభాగంలో కొండలోగం, సూదికొండ, బాతుపురం, మహిళల విభాగంలో కొత్తపేట, సూదికొండ, బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో పి.ఎం.పురం, పురుషోత్తపురం, కొండలోగాం, మహిళల విభాగంలో పద్మనాభపురం, దున్నవూరు, బాతుపురం జట్లకు మంత్రి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్‌లు మీసాల సురేష్‌బాబు, బోర క్రిష్టారావు (బుజ్జి), మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, ఎంపీడీవో రమేష్‌నాయుడు, బల్ల శ్రీనివాసరావు, బమ్మిడి సంతోష్, గౌరి త్యాడి, పట్ట తవిటయ్య, చిన్నంనాయుడు పాల్గొన్నారు.



విజేతలతో మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు

క్రీడలతో స్నేహభావం: జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

ఇచ్ఛాపురం: క్రీడలతో స్నేహభావం చేకూరుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆడుదాం–ఆంధ్రా నియోజకవర్గస్థాయి క్రీడల పోటీల ముగింపు కార్యక్రమం శ్రీసురంగి రాజా క్రీడా మైదానం ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలతో మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. విజేతలకు బహుమతులను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణమణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, కోఆప్షన్ సభ్యుడు సయ్యద సుల్తానా, వైఎస్సార్‌సీపీ నాయకులు కడియాల ప్రకాశ్, కారింగి మోహన్‌రావు, సాలిన ఢిల్లీ, కాళ్ల సత్యం, పురుషోత్తం, దేవరాజ్ నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త కె.పద్మనాభం రెడ్డి, నాలుగు మండలాల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జిల్లా పోటీలకు అర్హత సాధించిన మహిళా క్రీడాకారులతో జెడ్పీచైర్‌పర్సన్ పిరియా విజయ

సంక్షిప్తంగా..

ఆలయానికి రూ.50 వేల విరాళం

కవిటి: కవిటిలోని జగన్నాథస్వామి ఆలయం పునర్నిర్మాణానికి దాతల సాయం వెలకట్టలేనిదని రిటైర్డ్ డీఎస్పీ శమళ్ల ప్రసాదరావు అన్నారు. విశాఖపట్నానికి చెందిన ప్రభుత్వ అధికారి కె.రోహన్‌కుమార్‌తో కలిసి ప్రసాదరావు స్వామివారిని దర్శించుకున్నారు. రోహన్‌కుమార్ తనవంతుగా రూ.50 వేలను విరాళంగా కమిటీ సభ్యులు తిరుపతి బెహరా, గిరి బెహరా సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో ఎం.సీతారాం పాల్గొన్నారు.

ఉత్తమ వలంటీర్లకు ప్రశంసాపత్రాలు

సోంపేట: బారువ మేజర్ పంచాయతీలో ఉత్తమ సేవలు అందించిన పలువురు వలంటీర్లను గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులు అవార్డులను అందించి గౌరవించారు. నవీన్ పాణిగ్రాహీ, వై.క్రిష్టారావు, ఎన్.షణ్ముఖరావు, టి.ఉత్తర, దున్న నవీన్, జి.ప్రశాంత్‌లు గ్రామంలో విశేష సేవలు అందించారు. దీంతో వైస్ ఎంపీపీ గురాల శ్రీను పర్యవేక్షణలో పంచాయతీ పాలకవర్గం, అధికారులు అవార్డులను అందజేశారు.

సాహస యువకుడుకి సన్మానం

మందస: చెరువులో మునిగిపోతున్న పశువుల కాపరిని భేతాళపురం గ్రామానికి చెందిన యువకుడు గుంటు రవి కాపాడాడు. రట్టి గ్రామానికి చెందిన వ్యక్తి చెరువులో పడి మునిగిపోతున్న సమయంలో రవి ధైర్యం చేసి కాపాడారు. అలాగే దేశ సైనికుడైన సంగారు పాపారావు తండ్రి అనారోగ్యంతో ఆటోలో వెళ్తుండగా మరణించారు. దీంతో ఆటో నుంచి మృతదేహాన్ని మార్గంమధ్యలో దించేశారు. విషయం తెలుసుకున్న రవి..మృతదేహాన్ని భుజాలపై గ్రామం వరకు తీసుకువచ్చారు. అతని సేవలను గుర్తించి సర్పంచ్ మామిడి సింహాద్రి, ఎంపీటీసీ సభ్యుడు సూరాడ వాసు, గ్రామ అధ్యక్షుడు జుత్తు అప్పలస్వామి. . రవిని ఘనంగా సన్మానించి అభినందించారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

నందిగాం: మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా హర్షబడ పంచాయతీ పెద్దగురువూరు, చిన్న గురువూరు, నవరలింగుపురం, మలియా లింగుపురం, ముకుందాపురం గ్రామాల్లో సుమారు 500 కుటుంబాలకు దుప్పట్లను పేరాడ సన్యాసిరావు–సత్యమమ్మ స్మారక ట్రస్ట్ ద్వారా పంపిణీ చేశారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైఎస్ ఎంపీపీ సువ్వారి వసంత్, పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గేదెలు స్వాధీనం

కోటబొమ్మాళి: కవిటి మండలం జాడుపుడి నుంచి విజయనగరం పట్టణానికి అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న ఆరు గేదెలను కోటబొమ్మాళి మండలం జర్జంగి వద్ద జాతీయ రహదారిపై భజరంగ్‌దళ్ కార్యకర్తలు అడ్డగించారు. ఆరు గేదెలను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్, వ్యాన్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహమ్మద్ అలి తెలిపారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

కంచిలి: మండల కేంద్రం కంచిలిలో ఇచ్ఛాపురం ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు తల్లి సిమ్మలమ్మ, మఠం కంచిలికి చెందిన వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కో–కన్వీనర్ చందన్‌యాదవ్ తల్లి సాసుపల్లి అమ్మాజి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వీరి కుటుంబాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శుక్రవారం పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. ఆమె వెంట ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి ఉన్నారు.